

కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో చేరిక

మెదక్ అర్బన్, అక్టోబర్ 24: హవేళీఘనపూర్ మండల పరిధిలోని గాజిరెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామాగౌడ్ మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామాగౌడ్ మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి ముఖ్య అనుచరుడిగా పనిచేశారు. శశిధర్‌రెడ్డి ప్రోత్సాహంతో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



బండ్లగూడలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ

# బీఆర్ఎస్‌లో చేరికల జోరు

**ఎమ్మెల్యేల సమక్షంలో కారెక్కుతున్న ఇతర పార్టీల నాయకులు**

**ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన**

## గ్రామాల్లో అపూర్వ స్పందన

**అందోల్ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు**

**ఎమ్మెల్యేను కలిసి మద్దతు తెలిపిన వివిధ సంఘాల నాయకులు**

రాయికోడ్, అక్టోబర్ 24: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఆరు అబద్ధాలేనని, కాంగ్రెస్ నాయకులు ఎన్ని గ్యారెంటీలు ప్రకటించినా తెలంగాణలో వారికి వారంటీ లేదని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ విమర్శించారు. సోమవారం రాయికోడ్ మండల కేంద్రంతోపాటు ధర్మాపూర్, కుస్నూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మాట్లాడుతూ తెలంగాణలో అన్ని వర్గాలకూ సీఎం కేసీఆర్ ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. దానిని గుర్తించిన ఇతర పార్టీల నాయకులు పెద్దఎత్తున కారెక్కుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో ముచ్చటగా మూడోసారి గెలిచేది బీఆర్ఎస్ అని సీఎం అయ్యేది కేసీఆర్ అన్నారు. అందోల్‌లో గెలుపు కోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లికార్జున్‌పాటిల్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్నపాటిల్, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి, ఆత్మకమిటీ చైర్మన్ విఠల్, బీఆర్ఎస్ అధ్యక్షుడు, కార్యదర్శి బస్వరాజుపాటిల్, శంకర్, వరము వైస్ చైర్మన్ తుకారం కురుమ, ఆత్మకమిటీ చైర్మన్ విఠల్, ఎంపీటీసీలు శివకుమార్‌పాటిల్, నిరంజన్, ఎంపీపీ కో-ఆప్షన్ మెంబర్ అబెదాలి, వీరభద్రేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్‌పాటిల్, పీఏసీఎస్ డైరెక్టర్ బస్వరాజు, నాయకులు ప్రశాంత్‌పాటిల్ ఉన్నారు.




రాయికోడ్: బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

**బీఆర్ఎస్ గెలుపు ఖాయం..**

వట్‌పల్లి, అక్టోబర్ 24: తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్‌కు మద్దతుగా భారీగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే స్వగ్రామం పోతులబోగుడలో ఎమ్మెల్యే సమక్షంలో అందోల్ మండల కాంగ్రెస్ నాయకులు, అల్లాదుర్గం మండలంలోని రెడ్డిపల్లి, టేక్మాల్ మండలంలోని కాదులూర్, వట్‌పల్లి మండలంలోని దుద్యాల, భుత్కూర్, రాయికోడ్ మండలంలోని ఇసుపూర్ కాంగ్రెస్ నాయకులు సుమారు 263 మంది పార్టీలో చేరారు. పార్టీ లో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ముడోసారి గులాబీ జెండా ఎగడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మండలాల బీఆర్ఎస్ మండలాధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులున్నారు.



వట్‌పల్లి : బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పతున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



వట్‌పల్లి : ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

## గులాబీ పార్టీలోకి బండ్లగూడవాసులు

**అభివృద్ధిలో పటాన్‌చెరు ఆదర్శం**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**


పటాన్‌చెరు, అక్టోబర్ 24: పటాన్‌చెరు డివిజన్ 113లోని బండ్లగూడలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జరిగిన అభివృద్ధిని చూపి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వారిని ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. బండ్లగూడ గ్రామం ఒకప్పుడు వెనుకబడి ఉన్నదని, బీఆర్ఎస్ సర్కారు నుంచి భారీగా నిధులు రావడంతో బండ్లగూడ అభివృద్ధిలో ఇప్పుడు ముందున్నదన్నారు. తాగునీరు, సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీల సౌకర్యం కల్పించామన్నారు. బస్తీ దవాఖానలతో సామాన్యులకు వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. పింఛన్లు, బీసీ బంధు, మైనార్టీ బంధు పథకాలతో ఆర్థిక సాయం అందజేశామన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కే.సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. బీఆర్ఎస్‌లో యువకులకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చక్కటి అభివృద్ధి చేశారని కొనియాడారు. మరోమారు బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. బీజేపీ సీనియర్ నాయకుడు రాజు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, శివ, చందు, ఆసీఫ్, మాజీ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు అఫ్జల్, బండ్లగూడ అధ్యక్షుడు గోపాల్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ

## పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలి

న్యాల్‌కల్, అక్టోబర్ 24: మండలంలోని మల్కన్‌పాడ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ యువకులు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ మండలాధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, హద్నూర్ గ్రామాధ్యక్షుడు ఎంఆర్.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ప్రశాంత్‌రెడ్డి తన సన్నిహితులకు కలిసి ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకూ పార్టీ అండగా ఉండడమే కాకుండా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు పెంటారెడ్డి, గౌసుద్దీన్, స్వప్నాభాస్కర్, శబ్బీర్‌ఖాన్, ఎంపీటీసీ సలీం, మండల నాయకులు పాండురంగారావుపాటిల్, నర్సింహారెడ్డి, బస్వరాజ్‌పాటిల్, శ్రీకాంత్‌రెడ్డి, మహేశ్, బక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు